# సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీయాలనే కాంగ్రెస్ కుట్రలు

## – తలసాని శ్రీనివాస్ యాదవ్

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :
ఎంతో ఘన చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంత అస్తిత్వాన్ని దెబ్బతీయాలనే కుట్రలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా మండిపడ్డారు. గురువారం పద్మారావు నగర్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం సందర్భంగా స్థానికంగా మీడియాతో మాట్లాడిన ఆయన, సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 11వ తేదీన బాలంరాయ్‌లోని లీ ప్యాలెస్‌లో కీలక సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వాణిజ్యఉవ్యాపార కార్మిక సంఘాలు, కాలనీలు, బస్తీల కమిటీల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో జనవరి 17న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు నిర్వహించనున్న భారీ ర్యాలీ, అలాగే భవిష్యత్ కార్యాచరణపై చర్చ జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలుగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి ఉన్నాయని పేర్కొన్న తలసాని, 1806లో సికింద్రాబాద్ ఏర్పాటయ్యిందని గుర్తు చేశారు. సికింద్రాబాద్ పేరు, చరిత్రను తుడిచి వేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు. 1897లో నిజాం కాలంలో నిర్మించిన 120 అడుగుల ఎత్తయిన క్లాక్ టవర్ సికింద్రాబాద్ చరిత్రకు సజీవ సాక్ష్యమని అన్నారు. ప్రభుత్వం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పేర్లతో మూడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయాలని చర్యలు చేపట్టిందని, అయితే సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు వంటి ఆందోళన కార్యక్రమాలను దశలవారీగా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన పోరాటం కాదని, సికింద్రాబాద్ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన ఉద్యమమని స్పష్టం చేశారు. తమ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ఉద్యమ సంఘాలు, అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తామని తెలిపారు. ఇది రాచరిక పాలన కాదని ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా, ప్రాంత చరిత్రను విస్మరించి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, అంబులెన్స్ సురేష్, ఏసూరి మహేష్, బాబురావు, మహేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సూచనలు ఇచ్చిన మధురానగర్ సీఐ ప్రభాకర్, వారి కిందిస్థాయి సిబ్బంది







ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :
వెస్ట్ జోన్ పరిధిలోని మధురానగర్ పోలీస్ స్టేషన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం) పరిధిలో ని ప్రజలకు రాబోయే సంక్రాంతి పండుగ దృష్ట్యా మధురానగర్ పోలీస్ స్టేషన్ సిఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో కిందిస్థాయి సిబ్బందితో కలిసి ఆటో వెనకాలకి అమర్చి ఉన్నబ్యానర్ను పట్టుకొని ప్రజలకు విలువైన సూచనలు ఇచ్చారు ఈ సూచనలలో భాగంగా మీ విలువైన బంగారు వెండి ఆభరణాలు డబ్బులు బ్యాంకుల లాకర్లలో, సేఫ్టీ ప్రదేశాలలో భద్రపరచుకోండి, సెలవులలో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం మోషన్ సెన్సార్ ను ఏర్పాటు చేసుకోండి, మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టం గల తాలాన్ని అమర్చుకోవడం మరిచిపోకండి,తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే మీ స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారాన్ని ఇవ్వండి,మీ కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని అందివ్వండి. మీ వాహనాలను మీ ఇంటి ఆవరణలోనే పార్క్ చేసుకోండి మీ ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయండి.మీరు ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తాచెదారం న్యూస్ పేపర్, పాల ప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడతారు అన్న విషయాన్ని మరిచిపోకండి, నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్లకు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పడం మరిచిపోకండి, బంగారు ఆభరణాలు వేసుకుని బయటికి వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించండి అని ఆటో కి అమర్చి ఉన్న బ్యానర్ ను పట్టుకొని కొంతమేర నడిచి సందేశాన్ని అందించారు. ఈ సందేశాన్ని ఆటో కి వాయిస్ రూపంలో ఉన్న స్పీకర్ ను అమర్చి కాలనీ మొత్తం( పరిధిలోని) తిప్పారు ఈ కార్యక్రమంలో మధురానగర్ పోలీసు స్టేషన్ సీఐ ప్రభాకర్ తో పాటు కింది స్థాయి సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఐ ప్రభాకర్ మాట్లాడుతూ మీ ఇంటి రక్షణ, మా భద్రత అని అన్నారు. మా ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఆదేశాలతో కదిలిన యంత్రాంగం : సుమన్ ఠాకూర్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




గత 30 సంవత్సరాల నుంచి కృష్ణానగర్ (జూబ్లీహిల్స్ నియోజకవర్గం) ప్రధాన సమస్య డ్రైనేజీ, వర్షం పడ్డప్పుడు స్థానికుల బాధలు వింటున్న ప్రతి రాజకీయ నాయకులు వచ్చి సందర్శించడమే తప్ప (నామమాత్ర పరిష్కార చర్యలు) దానికి సంబంధించిన శాశ్వత చర్యలు తీసుకునే విధంగా ఎవరూ ప్రయత్నం చేయలేదని ఈ బాధని కృష్ణానగర్ బాధలు తెలిసిన యువ నాయకుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కి కాలనీలోని మహిళలు, స్థానిక నాయకులతో కలిసి బుధవారం వినతి పత్రం సమర్పించామని కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సుమన్ ఠాకూర్ అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని గురువారం సమస్య ఉన్న ప్రాంతానికి పంపారు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్. సంబంధిత శాఖ అధికారులు, వారి కిందిస్థాయి సిబ్బంది తో గురువారం వచ్చి త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని వాటికి సంబంధించిన మెజర్మెంట్లు తీసుకొని వెళ్లారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ ఆదేశాలతో యంత్రాంగం కదలి(అధికారులు వర సిబ్బంది) వచ్చిందని స్థానిక మహిళలు సంతోషపడుతున్నారు.

## ఘనంగా నందకిషోర్ పుట్టినరోజు వేడుకలను జరిపిన మిత్రులైన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



స్నేహితులు అంటే వారి మిత్రుల పుట్టినరోజు గుర్తుంచుకొని పుట్టినరోజు చేసుకునే మిత్రుడిని కలిసి సంబరాలు చేసుకునే కార్యక్రమంలో భాగంగా వారి మిత్రుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోషల్ వర్కర్, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 24 శాఖల్లో ఒక శాఖ సభ్యుడు అయిన నందకిషోర్ పుట్టిన రోజును గురువారం ఘనంగా జరిపారు వారి మిత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. వారందరూ కలిసి నందకిషోర్ కి శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా తెచ్చిన కేకును నంద కిషోర్ చె కట్ చేపించి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమంలో నందకిషోర్ మిత్రులైన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సలీం, రంజిత్ రెడ్డి, అలీ ఖాన్, విజయ్ (శ్రీనగర్ కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయ సభ్యుడు) పాల్గొన్నారు.

## భారతీయ ఆత్మకు వ్యతిరేకంగా లేఖ..!

### ఏ భారతీయేతరుడికీ ఓటు హక్కు లేకుండా చూసుకోవడమే ఎన్నికల సంఘం లక్ష్యం..






భారత ఎన్నికల కమిషన్ ఈసీఐ భారత సుప్రీంకోర్టుకు తెలిపింది పౌరులకు మాత్రమే ఓటర్గా నమోదు చేయబడతారని మరియు ఏ విదేశీయుడు కూడా ఓట్ల జాబితాలోకి రాకూడదు రాజ్యాంగబద్ధమైన విధి అని ఒక విధేయుడు కూడా ఓటర్ల జాబితాలో ఉండడానికి అనుమతించబడదని జనవరి 6న కోర్టుమందు ఎన్నికల కమిషన్ వాదించింది భారతీయ ఎన్నికల కమిషన్ తన కొనసాగుతున్న ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్స్యూ రివిజన్ ఆర్ నువ్వు సమర్థిస్తుంది ఇది లక్షలాదిమంది ఓటర్ల పేర్లను తొలగించింది అని ప్రతిపక్ష పార్టీలు న్యాయ పండితులు మరియు పౌర సమాజం లేవనెత్తిన ఆందోళన రిపబ్లిక్ యొక్క సాధారణ పౌరులపై వారి ఉనికి మరియు గుర్తింపును నిరూపించుకోవడంలో కలిగే స్పష్టమైన భారం మరియు వేధింపులకు సంబంధించినవి ఏ విదేశీయుని చేర్చాలని లేదా ఎన్నికల జాబితాను నేటిలాగా ఉంచాలని ఎవరు వాదించలేదు తప్పు మరియు నావిగేట్ చేయడం అసాధ్యం. ఈ చర్య యొక్క ప్రధాన అంశం ఎన్నికల కమిషన్ ఆదరణలో మరియు ప్రక్రియ మధ్య సంబంధం అనేక దశాబ్దాలుగా భారత ఎన్నికల కమిషన్ తన సంస్థ గత సమగ్రతను అప్పుడప్పుడు లోపాలు ఉన్నప్పటికీ స్థిరంగా పెంచుకుంది కేవలం ఒక లాంచనప్రాయంగా కాకుండా ముఖ్యంగా హక్కుగా కూడా ఓటు హక్కును విస్మరించింది ఎన్ని నేరాలు చేసిన ఒక అమాయకుడి శిక్షను సమర్థలించలేనని సూత్రం ఈ సందర్భంలో ప్రతిధ్వనిస్తుంది దేశంలో ఆక్రమించే విదేశీయులు భ్రాంతి ప్రపంచంలోకి దూసుకుపోతున్నప్పుడు భారతదేశ ఎన్నికల ప్రక్రియ యొక్క సమగ్రత నిజమైన సవాలను విస్మరించబడుతున్నాయి లేదా బహుశా విదేశీయుల మనోభావాలను ధ్రువీకరణకు ఒక ముసుగుగా తెరపైకి తెస్తున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఎన్నికల జాబితా తయారీపై భారత ఎన్నికల కమిషన్ కి స్వతంత్రత నియంత్రణను మంజూరు చేస్తున్నదనేది వివాదాస్పదం కాదు ఎన్నికల ప్రక్రియలో భారతీయ ఎన్నికల కమిషన్ స్వాతంత్రంగా వ్యవహరించకపోవడం మరియు విశ్వాసాన్ని పెంచే విధంగా వ్యవహరించకపోవడం ఆందోళన కలిగిస్తుంది ఎన్నికల ప్రక్రియ ఒక్క లేటెస్ట్ పరీక్ష చాలావరకు న్యాయ ప్రక్రియ లాంటిది ఓడిపోయిన పక్షం ఇప్పటికి ప్రక్రియను విశ్వసిస్తుందా లేదా అనేది దూర దర్శవశాత్తు భారతదేశ కోసం ప్రస్తుత భారతీయ ఎన్నికల కమిషన్ ప్రతి భారతీయ పౌరుడి నమో కాకుండా విదేశీయులను తొలగించడం వంటి రాజ్యాంగ విధిని రూపొందించినప్పుడు దాని ప్రాధాన్యతలు తలపైకి మారాయి విదేశీయుల కోసం వెతకడం అనేక అధికారాలకు విధిగా ఉన్నప్పటికీ భారతీయ పౌరులుగా ఓటర్గా నమోదు చేయాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్కు మాత్రమే ఉంది నియమాలలో మార్పులు మరియు వాటి పక్ష పాత దరఖాస్తు ద్వారా ఇటీవల కాలంలో భారత ఎన్నికల కమిషన్ తన సొంత హోదాను మరియు రాజ్యాంగం ద్వారా దానికి కేటాయించడం పవిత్ర విధిని దెబ్బ తీసుకుంటుంది ఇప్పుడు చివరికి విదేశీయుని వెంబడించే ముసుగులో భారతీయ పౌరులపై తప్పించుకోగల బాధను మరియు అసౌకర్యాన్ని తొలగించడం ద్వారా అది అక్షరాన్ని తప్పుగా చదువుతూ ఉంది మరియు దాన్ని రాజ్యాంగం వీధి యొక్క స్ఫూర్తిని విస్మరిస్తోంది.

## మా కుటుంబానికి 40 ఏళ్ల అనుబంధం ఉంది

### - ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధుర నగర్ లో జరిగిన తెలుగు సినీ టీవీ అవుట్ డోర్ టెక్నీషియన్స్ యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమనికి యూనియన్ కార్యవర్గ సభ్యుల ఆహ్వాన మేరకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన కార్యవర్గ యూనియన్ ప్రెసిడెంట్ కిషోర్ బాబు (అధ్యక్షుడు),మహేష్ (సెక్రటరీ),సిసి రాజు( కోశాధికారి) లను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ. మా కుటుంబానికి, సినిమా పరిశ్రమకు 40 ఏళ్ల అనుబంధం ఉంది అని అన్నారు ఎన్నికల్లో గెలుపోట ములు సహజం అని, అందరూ ఒకే వేదికపై ఉండడం ఆనందంగా ఉందని కొత్త పాతను కలుపు కొని సినీ కార్మికుల సమస్యల కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని అనిల్ అమ్మిరాజు, శ్రీకాంత్‌తో పాటు కాలనీ సంక్షమ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగార్జున రెడ్డి పాల్గొన్నారు ఈఅభినందన సభలో గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌తో పాటు కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



తెలంగాణ రాష్ట్రం హైదరా బాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5లో నూతన 99 టీవీ డిజిటల్ చానల్‌ను కార్యక్రమం నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో పాటు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్. ఈ సందర్భంగా కేటీ ఆర్ మాట్లాడుతూ మీడియా రంగంలో నూతన అధ్యాయానికి నాంది పలికిన ఈ 99 టీవీ డిజిటల్ చానల్ ప్రజలకు నిజమైన వార్తలు అందిస్తూ విశ్వసనీయ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు.

## ముగ్గులను పరిశీలించిన కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు


ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, పేడతో చేసిన గొబ్బెమ్మలు, నువ్వులు బియ్యంతో అలంకరించి, సూర్యదేవుని లక్ష్మదేవిని ఆహ్వానిస్తూ ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుకోవడానికి ఒక సాంప్రదాయక పోటీ ఇది. అటువంటి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధుర నగర్ లో ఆర్య వైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి కమిటీ నిర్వాహకుల ఆహ్వాన మేరకు గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్యవిజయ్ రావు. సంఘం సభ్యులు రమణ,రాధిక,పద్మ అందరూ కలిసి దేదీప్య రావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కమిటీ వాళ్ళతో కలిసి మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను కమిటీ వారి నిర్ణయంతో బహుమతులను ప్రకటించి అందజేశారు కార్పొరేటర్ విజయ రావు.

## కీ.శే. కమ్మరి కృష్ణ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటించిన మన్నె గోవర్ధన్ రెడ్డి..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



తండ్రి తన నుండి దూరమై 25 సంవత్సరాలు అయినా వారి జ్ఞాపకాలను,ఆశయాలను తలుచుకుంటూ వారి వర్ధంతిని ప్రతి సంవత్సరం ఘనంగా చేస్తూ వస్తున్నారు వారి కుమారుడు కమ్మరి వినయ్. ఆ జ్ఞాపకాలలో భాగంగా కీ. శే. కమ్మరి కృష్ణ 25వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ రైల్ రైల్వే గేట్ చౌరస్తాలో వారి విగ్రహం వద్ద ఘన నివాళులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని అతిరథ మహారాదులందరినీ సీనియర్ నాయకులందరినీ, నాన్నగారి అభిమానుల్ని ఆహ్వానించారు కమ్మరి వినయ్. గురువారం కమ్మరి వినయ్ ఆహ్వాన మేరకు కీ. శే.కమ్మరి కృష్ణ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఖైరతాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఖైరతాబాద్ కి కమ్మరి కృష్ణ చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు.

